# వైభవంగా దసరా వేడుకలు

● హాజరైన జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ దంపతులు



రామగిరి : సెంటినరీకాలనీలో రావణ దహనం చేస్తున్న పుట్ట మధూకర్

మంథని, అక్టోబర్ 24: విజయ దశమి వేడుకలు మంథని డివిజన్‌లో ఘనంగా జరిగాయి. సోమవారం వేకువ జాము నుంచే దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పలువురు తమ వాహనాలకు పూజలు చేయించారు. మంథనిలోని శ్రీ మహాలక్ష్మి, శ్రీ లక్ష్మీనారాయణ ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన రథంలో స్వామివారి ఉత్సవ మూర్తిని ఊరేగించారు. మహిళలు మంగళహారతులతో తరలివచ్చి పూజలు చేశారు. వేడుకల్లో మంథని అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ పాల్గొని పూజలు చేశారు. శమీ పూజకు వచ్చిన భక్తులకు పుట్ట మధూకర్ దంపతులు జమ్మి అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రామగిరి మండలం సెంటినరీకాలనీ రాణి రుద్రమాదేవి క్రీడా ప్రాంగణంలో, యైటింక్లయిన్ కాలనీలో నిర్వహించిన దసరా వేడుకల్లో పుట్ట మధూకర్ పాల్గొని రావణ దహనం చేశారు.

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఏనుగు రథం..**

ఆలయ కమిటీ సభ్యులు స్థానిక యూనియన్ బ్యాంక్ ఎదురుగా ఏనుగు రథాన్ని తయారు చేయించి పెట్టారు. ఈ రథంపై భక్తులు, చిన్నారులు, యువతులు సెల్ఫీలు దిగుతూ సరదాగా గడిపారు. పుట్ట మధూకర్ దంపతులు సైతం ఈ రథంపైకి ఎక్కి ఫొటోలు దిగారు.

**పట్టువస్త్రాల సమర్పణ**

విజయ దశమి సందర్భంగా పట్టణంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామికి మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ పట్టు వస్త్రాలు సమర్పించారు. గాంధీ చౌక్, శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలోని దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆమె బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.



పట్టు వస్త్రాలు సమర్పించేందుకు వెళ్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ



ప్రత్యేక రథంలో ఊరేగిస్తున్న స్వామి వారు

## ఘనంగా దుర్గామాత శోభాయాత్ర



శోభాయాత్రలో పాల్గొన్న యువతులు, మహిళలు

జ్యోతినగర్, అక్టోబర్ 24: ఎన్టీపీసీ పట్టణం కృష్ణనగర్‌లోని రాధాకృష్ణ దేవాలయం సన్నిధిలో శరన్నవరాత్రుల్లో కొలువుదీరిన అమ్మవారు విగ్రహాన్ని మంగళవారం రాత్రి ఉత్సవ కమిటీ బ్యాండ్ మేళతాళాల మధ్య వైభవంగా శోభాయాత్రను నిర్వహించారు. దారిపొడవున కోలాట బృందంతో మహిళల భక్తి పాటలు పాడుతూ అమ్మవారిని ఊరేగించారు. అనంతరం గోదావరి నదిలో విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.

### దుర్గామాత ఉత్సవాలకు విరాళం

ధర్మారం, అక్టోబర్ 24: కొత్తూరు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలకు విరాళం అందించారు. తనవంతు సాయంగా కొలుముల దామోదర్ ఫౌండేషన్ ద్వారా రూ. 12,016ను ఉత్సవ కమిటీ సభ్యులకు ఫౌండేషన్ సభ్యుడు భూక్య రాజేందర్ నాయక్ అందజేశారు.

### కల్వచర్లలో నగదు పట్టివేత

రామగిరి, అక్టోబర్ 24: కల్వచర్లలో పోలీసులు ఓ వ్యాన్ డ్రైవర్ నుంచి నగదు స్వాధీనం చేసుకున్నారు. మంథని మండలం లక్కేపూర్‌కు చెందిన మంథని కిరణ్ తన వ్యానులో రూ.99 వేల నగదు తీసుకెళ్తున్నాడు. ధ్రువ పత్రాలు చూపని కారణంగా ఎన్నికల కోడ్ ప్రకారం ఆ నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రవి ప్రసాద్ తెలిపారు. తదుపరి చర్యల కు సంబంధిత అధికారులకు పంపినట్లు తెలిపారు. ఎన్నికల నియమావళి పాటించాలని సూచించారు.

### నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి

పెద్దపల్లి, అక్టోబర్24: దుర్గామాత నిమజ్జనోత్సవం సందర్భంగా పెద్దపల్లి మినీ ట్యాంక్ బండ్ పై ఏర్పాట్లను మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి మంగళవారం పరిశీలించారు. ఇక్కడి వచ్చిన సందర్శకులతో ఏర్పాట్లపై ఆరా తీశారు. సందర్శకులు సంతృప్తి వ్యక్తం చేశారు. మినీ ట్యాంక్ బండ్‌పై నిర్వహించిన ఓ మహిళా జన్మదిన వేడుకల్లో ఆమె పాల్గొని, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ కౌన్సిలర్ పైడ పద్మ రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

ముత్తారం అక్టోబర్ 24 : బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని వెంకటలక్ష్మి గార్డెన్‌లో నిర్వహించనున్న సమావేశానికి మంథని అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ హాజరుకానున్నారని తెలిపారు. మండలంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బీఆర్ఎస్‌తోనే సింగరేణికి మనుగడ

గోదావరిఖని, అక్టోబర్ 24: బీఆర్ఎస్ పార్టీతోనే సింగరేణి సంస్థ, కార్మికులకు మనుగడ ఉంటుందని ఆ పార్టీ నాయకుడు మాదాసు రామ్మూర్తి అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో సింగరేణి గనులు మూతపడి కార్మికుల సంఖ్య రోజురోజుకూ తగ్గిపోయి నష్టాల ఊబిలోకి వెళ్లిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక వారసత్వ ఉద్యోగాలను సీఎం కేసీఆర్ కారుణ్య నియామకాల ద్వారా 16వేల మందికి ఉద్యోగాలు కల్పించారని వివరించారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బాయిబాట పట్టి సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారన్నారు. కాంగ్రెస్ హయాంలో కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదని, ఆర్ఎఫ్‌సీఎల్ మూతపడితే ఏం చేశారని ప్రశ్నించారు. ఇప్పుడు ఎన్నికలు రాగానే వచ్చి పరిశ్రమలను తీసుకవస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. మేడిపల్లి ఓసీపీ జీవితకాలం ముగిసాక కార్మికులు ఇతర ప్రాంతాలకు వెళ్లకూడదనే ఉద్దేశంతో ఈ ప్రాంత మనుగడ కోసం తాము పర్యావరణ హిత ఓసీపీ–5గా చేపట్టేందుకు కృషి చేశామన్నారు. కానీ కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీ, ఇతర జాతీయ కార్మిక సంఘాలు ఓసీపీ–5కి తాము వ్యతిరేకం కాదని సంతకాలు చేసి ఇప్పుడు ఓసీపీ–5 వల్ల బొందలగడ్డగా మారుతుందని అనడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే కొత్త పరిశ్రమలు, ఉద్యోగాలు వస్తాయని, కాంగ్రెస్‌ను నమ్మి ఓటు వేయవద్దని కోరారు. నాయకులు పీటీ స్వామి, నడిపెల్లి మురళీధర్ రావు, పర్లపల్లి రవి, దేవరాజు, మొగిళి, రత్నాకర్, తిరుపతి, రాజు, సంతోష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దాసరి గెలుపు కోసం పూజలు



దుర్గామాత మండపంలో పూజలు చేస్తున్న దాసరి ప్రశాంత్ రెడ్డి, నాయకులు

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 24: పెద్దపల్లి అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి విజయం సాధించాలని రాఘవాపూర్‌లో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అంతగిరి కొమురయ్య ఆధ్వర్యంలో పలువురు నాయకులు కుమ్రం భీమ్ యూత్ దుర్గా మాత మండపంలో పూజలు చేశారు. పూజల్లో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం దుర్గా మాత విగ్రహాన్ని శోభాయాత్రగా నిమజ్జనా నికి తరలించారు. దుర్శెట్టి సాగర్, అంతగిరి సందీప్, కొండ సుధాకర్, చాటకొల్ల సతీష్, దుర్శెటి అరుణ్, దుర్శెట్టి మనోజ్, బొడ్డుపల్లి సాగర్, ఒడ్డెపల్లి శ్రావణ్, అడప నరేష్, చాటకొల్ల శ్రీకంత్, చింతల శ్రావణ్, కొట్టె సాగర్, యెంజాల శ్రావణ్ కుమార్, బొడ్డుపల్లి రాజ్‌కుమార్, అడప గణేశ్, అడప చంద్రశేఖర్, దుర్శెట్టి మధుకర్, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



కొలుముల దామోదర్ యాదవ్ దంపతులను సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకులు

### ఎన్ఆర్ఐ దామోదర్‌కు సన్మానం

ధర్మారం, అక్టోబర్24: కొత్తూరు గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు(ఎన్ఆర్ఐ)కొలుముల దామోదర్ యాదవ్‌ను ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, యాదవ సంఘం నాయకులు మంగళవారం కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దామోదర్ యాదవ్ దంపతుల ను సత్కరించారు. నాయకులు మారం తిరుపతి యాదవ్, తమ్మడవేణి ఓదెలు యాదవ్, వేల్పుల నాగరాజు యాదవ్, ఆవుల ఎల్లయ్య యాదవ్, జంగ మహేందర్ యాదవ్, జెల్ల సంపత్ యాదవ్, సంగ రంజిత్ యాదవ్, కత్తెర్ల సది యాదవ్, నెర్వట్ల శివ, బందరి దాసు, తదితరులు ఉన్నారు.